విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 15, అక్టోబరు 2025

హోదా, విభజన హామీలు ఏవి మోడీ

విశాలాంధ్ర - డోన్ : రాష్ట్రానికి హోదా, విభజన హామీలు ఏమాయ్యాయని మోడీ సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనా యుడు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం డోన్ పట్టణంలోని సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ప్రధానమంత్రి పర్యటనను వ్యతిరేకంగా పట్టణ కార్యదర్శి మెట రాముడు అధ్యక్షతన నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య హాజరయ్యారు.ఈ సందర్భం గా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ .రంగనాయుడు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ సుంకాల తగ్గింపు గణ కార్యం గురించి మాట్లాడేందుకు ఈనెల 16న కర్నూలుకు వస్తున్నారన్నారు. ఇది మొదటిసారి కాదని, ఈ 16 నెలల కాలంలో నాలుగు సార్లు రాష్ట్రానికి వచ్చారన్నారు. ఒక్కసారైనా పేద ప్రజలకు మేలు చేశాడా అని, రాష్ట్ర విభజన సందర్భ ంగా మన రాష్ట్రానికి చట్టబద్ధంగా ఇచ్చిన ప్రత్యేక హోదా, వెనకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి పూనుకోకపోగ విశాఖ ఉక్కు ప్రైవేటు కరణం మొండిగా అమలు చేస్తున్నాడన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల సమస్యల ఒక్కటి పరిష్కరించకుండా మాటల గారడీలు చేస్తూ మళ్ళీ జీఎస్టీ తగ్గించింది సంబరాలు చేసుకుంటుందన్నారు. ప్రజల చెవుల్లో పూలు పెట్టడానికి వస్తున్నాడని, ఇలాంటి పర్యటన వల్ల ప్రజాధనం లూటీ తప్ప ప్రజలకు జరిగే మేలు శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు,మండల కార్యదర్శి నారాయణ,సీనియర్ నాయకులు పి.వెంకటేష్, పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్, అఖిల భారత యువజన సమైక్య జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు వాసు, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి అబ్బాస్, అఖిల భారత యువజన సమాఖ్య మండల కార్యదర్శి పృథ్వి కుమార్, మండల కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, బాలమద్దయ్య, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మనోజ్, ఏఐఎస్ ఎఫ్ నాయకులు రజాక్, శాఖా కార్యదర్శులు ఎర్రి స్వామి, పాపారాయుడు, కొండయ్య, మనోహర్, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ గో బ్యాక్ : బాబా ఫక్రుద్దీన్

విశాలాంధ్ర - బనగానపల్లె: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని రాష్ట్ర విభజన సమయంలో చేసిన హామీలు అమలు చేయాలని సిపిఐ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భ ంగా సిపిఐ సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి శివయ్య, సిపిఎం మండల కార్యదర్శి సుబ్బయ్య మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏ సుబ్బారెడ్డి, సిపిఎం నాయకులు సుబ్బయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి. ఎర్రిస్వామి ,సిపిఐ మండల సమితి శివ నాగయ్య, ఖాదర్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనపై నిరసన : సీపీఐ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటనపై సిపిఐ ఆధ్వర్య ంలో మంగళవారం నిరసన తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సూర్యనారాయణ, ఏఐటీయూసీ మండల సమితి సభ్యులు మహేష్,రైతు సంఘం నాయకులు పెద్దయ్య,బికే నరసింహుడు, గొల్ల సూర్యుడు తదితరులు నిరసన తెలిపారు.

మోడీ పర్యటనపై రాస్తారోకో

విశాలాంధ్ర - శిరివెళ్ల : రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయలేని రాయలసీమ సస్యశ్యామలం అవ్వకుండా అడ్డుకొని నిరుద్యోగాన్ని అరికట్టలేని సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పూర్తి చేయని నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ సీపీఐ పార్టీ కార్యదర్శి భాస్కర్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల కార్యదర్శి బాల నరసింహులు ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మధు పాములేటి, మౌలాలి దాసరయ్య రామలింగం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఆంధ్ర ద్రోహి నరేంద్ర మోడీ

విశాలాంధ్ర - బేతంచర్ల : నంద్యాల జిల్లాలో నరేంద్ర మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ పట్టణంలో వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమాన్ని రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భార్గవ్, ఎల్లయ్యలు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయని ప్రధాని పర్యటనలు రాష్ట్రానికి ఏం ప్రయోజనమో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన రాష్ట్రానికి ఏ ప్రయోజనం

విశాలాంధ్ర - ప్యాపిలి : రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని మోడీ రాష్ట్రానికి మోడీ వస్తే ఏం ప్రయోజనమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి,పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్‌లు ఎద్దేవా చేశారు. మంగళవారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మోడీ గో బ్యాక్ అనే నినాదాలుతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు హమాలీ సంఘం శ్రీనివాసులు నాగన్న మధు శివ రాము రిక్షాసంఘం నాయకులు గోవిందు నరసింహ సిపిఐ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

విభజన హామీలు అమలు చేయని మోడీ

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయని ప్రధాని పర్యటనలు రాష్ట్రానికి ఏం ప్రయోజనం అని సిపిఐ తాలూకా కార్యదర్శి టి. ప్రతాప్ అన్నారు. పట్టణంలో మంగళవారం స్థానిక గౌడు సెంటర్ నందు అక్టోబర్ 16వ తేది న మోడీ పర్యటనలు నిరసిస్తూ

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈకార్యక్రమం లో సిపిఐ(యం యల్)న్యూ డెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు యస్. కె.జునైద్ బాషా మరియు సిపిఐ మండల నాయకులు గద్దం సురేష్, కొత్తపల్లి మండల కార్యదర్శి వెంకట శివుడు, కేజీ రోడ్ హమాలీ ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ పర్యటనను వ్యతిరేకించండి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా ప్రజలకు చెవులో పువ్వులు పెట్టుకోండి అని పువ్వులు తెస్తున్న నరేంద్ర మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఐ, సిపిఎం జిల్లా సమితిల పిలుపు మేరకు గోస్పాడు మండల కేంద్రంలో మోడీ గో బ్యాక్ నిరసన కార్యక్రమం జరిగిందని సిపిఐ మండల కార్యదర్శి జి.హరినాథ్, సహాయ కార్యదర్శి ఎస్.జిలాని భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బి గోకారి, సిపిఐ నాయకులు పాపన్న, తిమ్మన్నా,తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీలు మరిచావా మోడీ

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీల అమలు చేయని ప్రధాని నరేంద్ర మోడీ పర్యట రాష్ట్రానికి ఏం.ప్రయోజనం అని వామపక్ష పార్టీ సిపిఐ, సిపిఎం నాయకులు శ్రీనివాసులు ,పకీర్ సాహెబ్ అన్నారు. మంగళవారం స్థానిక పటేల్ సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో గో బ్యాక్ నరేంద్ర మోడీ అంటూ నిరసన కార్యక్రమం వామపక్షాల ఆధ్వర్యంలో జరిగింది. ప్రసాదు, గోపాలకృష్ణ, ఉస్మాన్ భాషా, కర్ణ ,ఓబులేసు, నాగన్న, రంగమ్మ ,ఉసేనమ్మలు పాల్గొన్నారు.

1800 మందితో భద్రత కట్టుదిట్టం

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 16వ తేదీన స్వామి అమ్మవార్లను దర్శించుకోను నందున నంద్యాల జిల్లా ఎస్పీ 1800 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటంతో పాటు పది సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్కు ఒక ఉన్నత అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరిగిందన్నారు. జియోగ్రాఫికల్ మ్యాప్ ద్వారా ప్రధాని పర్యటించే ప్రయత్నాలలో తీసుకోవలసిన భద్ర చర్యలు రోడ్డు మార్గాలలో ముఖ్యమైన కూడలలో గుడి పరిస ప్రాంతాలలో శ్రీశైలానికి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ 24/7 వాహనాలను తనిఖీ చేస్తూ కమాండ్ కంట్రోల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కెమెరాలను పరిశీలించి ఏదైనా అనుమానం వస్తే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. శివాజీ స్ఫూర్తి కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రౌడ్ కంట్రోల్ కొరకు రూఫ్ టాప్ స్పెషల్ పార్టీలను నియమించుకొని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలాగా అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

ఇంజనీర్ సుబ్బరాయుడు మృతి రాయలసీమకు తీరని లోటు

సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, రాయలసీమ సాగునీటి సాధన సమితి సంతాపం..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన, నిర్మాణం కోసం పరితపించిన విశ్రాంత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బరాయుడు తీవ్ర అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, ఆయనకు నంద్యాల సిపిఐ జిల్లా సమితి సంతాపం ప్రకటిస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, బొజ్జా దశరథరామిరెడ్డిలు మాట్లాడుతూ రాయలసీమ నీటి పారుదల ప్రాజెక్టుల స్థితిగతులు, తుంగభద్ర నదీ జలాలను సద్వినియోగం చేసుకోవడానికి వేదవతి ఎత్తిపోతల,గుండ్రేవుల రిజర్వాయరు నిర్మాణం చేయాలన్న అంశాల చుట్టూ పరిభ్రమిస్తూ ఉండేదని వేదవతి ఎత్తిపో తల పథకాన్ని రూపొందించి ప్రభుత్వానికి పంపారని, ఉమ్మడి కర్నూలు జిల్లాలో కె.సి.కెనాల్, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువ, తెలుగుగంగ ప్రాజెక్టుల పరిధిలో ఇంజనీ ర్గా వివిధ బాధ్యతల నిర్మాణం,నిర్వహణ రంగాల్లో సుబ్బరాయుడు అంకిత భావంతో నిర్వహిస్తూ రిటైరయిన తరువాత కూడా రాయలసీమ ప్రాజెక్టుల సాధనే తన జీవిత లక్ష్యంగా పెట్టుకుని నిర్విరామంగా కృషి చేసిన ధన్యజీవి సుబ్బరాయుడు అని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపారు.

ఉద్యోగాల పేరిట మోసం

- మోసం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- సీపీఐ ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఉద్యోగాల పేరిట భారీగా మోసపోయిన దొర్నిపాడు గ్రామ ప్రజలకు న్యాయం చేసి, మోసం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడులు అధికారులను కోరారు. ఉద్యోగాలిప్పిస్తామంటూ ఒక్కొక్క వ్యక్తి దగ్గర రూ.3లక్షల60వేలు కట్టించుకున్న మోసగాళ్లు, దాదాపుగా రూ.150 కోట్ల రూపాయలను వారి వద్ద నుండి వసులు చేసి మోసం చేసిన వీరారెడ్డి, రాజారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఒక్క దొర్నిపాడు గ్రామంలోనే దాదాపు 5000 మంది బాధితులకు ఒక్కొక్క కుటుంబం నుంచి మూడున్నర నుండి పది లక్షల రూపాయల వరకు కట్టారని, బాధితులు కోవెలకుంట్ల రహదారిపై బైఠాయించగా వారికి సిపిఐ ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు మద్దతు తెలిపారు. ముద్దాయిలపైన త్వరగా చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

మోదీ రాకతో మారనున్న ఉమ్మడి జిల్లాల రూపురేఖలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాకతో ఉమ్మడి జిల్లాల రూపు రేఖలు మారనున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు. సీమవాసులు కన్న కలలను సాకారం చేస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం పర్యటన ప్రతిష్టాత్మకంగా మారను ందని, 16న మోదీ పర్యటన విజయవంతం చేయడానికి కూటమి నేతలు అహర్నిశలు కష్టపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధాని పర్యటనలో దాదాపు రూ.5వేల కోట్ల నిధులు అభివృద్ధికి ప్రకటిస్తారని, ప్రధాని రాకతో బిజెపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయన్నారు. శ్రీశైలంలో శివాజీ కాంస్య విగ్రహం, రోప్ వే, నాలుగు వరసల రహదారి, మినీ హెలిప్యాడ్, రైలుమార్గం, టూరిజం హబ్, శ్రీశైలం నుంచి నవనందులు, నవ నారసింహులును దర్శించుకునే విధంగా టూర్ ప్యాకేజీలు, టూరిజం రెస్టారెంట్స్, అన్ని దేవాలయాలకు రవాణా,వసతుల ఏర్పాటుకు ప్రధాని దాదాపు 5 వేల కోట్లు అభివృద్ధికి నిధులు మంజూరు చేయనున్నట్లు మధు పేర్కొన్నారు. ప్రధాని మోదీ పర్యటనకు రాష్ట్ర నేతలు, మంత్రులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎం.మాధవ్, టిజి వెంకటేష్, నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు సభా ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సభను విజయవంతం చేయాలని అభిరుచి మధు పిలుపునిచ్చారు.

ప్రధాని పర్యటనను వ్యతిరేకిస్తున్నాం..

విశాలాంధ్ర-అవుకు : ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనను వ్యతిరేకిస్తున్నాము అని నంద్యాల జిల్లా సిపిఐ సమితి సభ్యులు సంజీవులు, సిపిఐ పార్టీ అవుకు కార్యదర్శి నాగాంజనేయులు అన్నారు. మంగళవారం అవుకు పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని పర్యటనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేములపాటి సుబ్బరాయుడు, అందె రమేష్, చైతన్య, మధు,సోను,గణేష్, శేఖర్,పుల్లయ్య,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజకవర్గస్థాయిలో సబ్సిడీపై పప్పు సెనగ పంపిణీ కార్యక్రమాన్ని అల్లూరు రైతు సేవ కేంద్రం నందు మంగళవారం నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య ప్రారంభించి రైతులకు విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ హరి సర్వోత్తమ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగ లక్ష్మయ్య, నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం గిరిష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్షావలి, మండల స్థాయి అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఎల్ఈడి వెలుగులు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని నల్లమల అటవీ సమీప గ్రామం అయినటువంటి మహదేవాపురంలో వాడవాడల ఎల్ఈడి విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆధ్వర్య ంలో పలు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసి మరమ్మత్తులకు గురైనటు వంటి విద్యుత్ బల్బుల స్థానంలో నూతన ఎల్ఈడి బల్బులు అమర్చి నట్లు తెలిపారు. మహదేవపురం గ్రామంలోని పలు కాలనీలలో సర్పంచ్ పెద్ది రమణయ్య సందర్శించి గ్రామంలోని మౌలిక వసతుల తో పాటు వర్షాకాలంలో వీధిలైట్లు వెలుగుతున్నాయా లేదా అని పబ్లిక్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు మరమ్మ తులకు గురైనటువంటి వాటి స్థానంలో తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలియజేశారు. ప్రస్తుత వర్షాకాలంలో విశసర్పాల సంచారం అధికంగా ఉంటుందన్న ప్రజల అభిప్రాయం మేరకు ఏ కాలనీలో గాని గ్రామంలోని చివరి గడప వరకు గానీ గాఢాంధకారం ఉండకూడదని భావించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టామని సర్పంచ్ పెద్ది రమణయ్య అన్నారు.

కారు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని నగళ్ళపాడు గ్రామ సమీపంలో 40వ జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డ సంఘటన చోటు చేసుకుంది. హైదరాబాదుకు చెందిన కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు తమ బ్రీజా కారులో తిరుపతికి వెలుతుండగా నగళ్ళపాడు గ్రామ సమీపానికి రాగానే కారు ముందరి టైరు పగిలి అదుపుతప్పి డీవైడర్‌ను డీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న కృష్ణమూర్తి,భారతీలు గాయపడ్డారు. గాయపడ్డ వీరిని టోల్‌ప్లాజా అంబులెన్స్‌లో స్థానిక కేరళ వైద్యశాలకు తరలించారు.

మద్యం బాటిల్ నాణ్యతను గుర్తించడానికే..

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మద్యం బాటిల్లా నాణ్యతను గుర్తించడానికి ఏపీ ఎక్సైజ్ సురక్షిత యాప్‌ను అందుబాటు లోకి తీసుకొచ్చినట్లు మంగళవారం కోవెలకుంట్ల ఎక్సైజ్ ఎస్సై సందీప్ యాదవ్ తెలిపారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకొని మద్యం బాటిల్ ను స్కాన్ చేస్తే మద్యం బాటిల్ నాణ్యతను తెలుసుకోవడానికి వీలవుతుందని అంతే కాక కల్తీ మద్యమా ప్రభుత్వం తయారుచేసిన మద్యమ అన్న విషయాన్ని తెలుసుకోవడానికి వీలుగా యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని కోయిలకుంట్ల ఎక్సైజ్ ఎస్సై సందీప్ యాదవ్‌లు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మిన 9440992588 ,8897217902 నంబర్లను సంప్రదించవలసిందిగా ఎక్సైజ్ శాఖ ఎస్సై సందీప్ యాదవ్ తెలిపారు.

వరి పంటలో జీవ నియంత్రణ పాటించండి

విశాలాంధ్ర - వెలుగోడు : యాగంటి కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం సబ్ సెంటర్ నందు రైతులకి భూసార పరీక్షల మీద, వరి పంటలో జీవ నియంత్రణ పద్ధతులపైన సూచనలు ఇచ్చారు. సహజ వ్యవసాయం, బయో ఇన్పుట్స్ ప్రదర్శన క్షేత్రాలు, వరి పంటలో శిక్షణ కార్యక్రమాలు మంగళవారం రైతులకు ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిథులుగా కె.వికే యాగంటి పల్లె హెడ్ అండ్ సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి, సీనియర్ సాయిల్ ఎస్ఎంఎస్ వెంకటరమణ, సస్యరక్షణకు సంబంధించి సైంటిస్ట్ బాలరాజ్ ,వెలుగోడు మండలం ఏవో స్వాతి, డిఆర్సి ఉమామహేశ్వర్ వివిధ గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు.

ఎస్టీ పునరుద్ధరణపై మోడీ స్పష్టత ఇవ్వాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఈనెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ పై స్పష్టత ఇవ్వాలని ఎంవిఆర్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డి.పవన్ గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని వాల్మీకి నగర్‌లో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల సందర్భంగానే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ప్రధాని హామీ ఇచ్చారని నేటి వరకు ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఉన్న వాల్మీకులపై దృష్టి పెట్టలేదన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ముఖ్యమంత్రి కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో ఉన్న ఆర్ జి ఐ, ఎస్సీ, ఎస్టి, కమిషన్లను ఒప్పించి ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు.

శిల్ప కళకు మినహాయింపు ఇవ్వాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : శిల్పకళ మీద ఆధారపడి జీవించే శిల్పులకు జిఎస్టి లేకుండా మినహాయింపు ఇవ్వాలని ప్రముఖ శిల్పి దురుగడ్డ బాలసుబ్రమణ్యం ఆచారి (బాలు) ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు విన్నవించారు. శిల్పి బాలసుబ్రమణ్యం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శిల్పాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా శిల్పుల సమస్యల గురించి ఎమ్మెల్యేతో మాట్లాడారు. ఆళ్లగడ్డలో శిల్పానికి తయారయ్యే రాయిపై బిల్లు, చలానా, రాయల్టీ లేకుండా శిల్పులకు ఇబ్బంది లేకుండా చేయాలన్నారు. గుంటూరు నుంచి బ్లాక్ స్టోన్ వస్తుందని ఆళ్లగడ్డకు రాయి వచ్చేలోగా అధికారులు వివిధ రకాల బిల్లులు, చలానాలు, రాయల్టీ అని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకెళ్లి జీఎస్టీ మినహాయింపుకు కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న మెయిన్ రోడ్డులో ఉన్న శిల్పశాలల్లో శిల్పాలు గ్యాలరీలుగా పెట్టుకొని ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

శాంతిరాం ఫార్మసీ అధ్యాపకునికి డాక్టరేట్

విశాలాంధ్ర-పాణ్యం : మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాలలో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్. ఎల్లా సుబ్బయ్య చెన్నై ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ శెట్టి తెలిపారు. ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వేల్మూరుగన్ సమక్షంలో 5 ఆక్సో ఇమిడజోల్ సమ్మేళనాలు బ్రెస్ట్ క్యాన్సర్ నిర్మూలనకు ఎలా పనిచేస్తాయి అనే అంశముపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ పొందారన్నారు. ఈ సందర్భంగా ఆర్ జి ఎం విద్యాసంస్థల ఎండి మిద్దె శివరాం, డీన్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ఆద్యపకులు అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని తువ్వపల్లి తిప్పపై ఉన్న ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల మేరకు ఇటీవల జరిగిన జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరిచిన పూజిత, హృదయభానులు రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

బీజేపీ అనాగరిక పాలనను తలపిస్తుంది

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు బట్టి అనాగరిక పాలనను తలపిస్తున్నట్లు ఉందని జిల్లా మాల మహానాడ అధ్యక్షుడు బండి దేవాంతకుడు మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరిలు విమర్శించారు. మంగళవారం నంద్యాలలో స్థానిక కార్యాలయ ఆవరణం నందు వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి పాల్పడడం చాలా విడ్డూరంగా ఉందని వారన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కె.శివుడు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: జీఎస్టీ 2.0ప్రచారంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం,కర్నూలు నగరాలలో భారత ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేద్దామని మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమదాల మద్దిలేటి టిడిపి మండల ప్రెసిడెంట్, పొట్టి సుబ్బారెడ్డి, కామని కృష్ణారెడ్డి, సంతపేట మక్బూల్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్న శిలారెడ్డి భౌతికకాయానికి నివాళి



విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని వాడాల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ టిడిపి మండల సీనియర్ నాయకులు చిన్న శిలా రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ప్రభుత్వ టెలికాం అడ్వైజరీకమిటీమెంబర్-కురువ.రమేష్, టిడిపి మండల సీనియర్ నాయకుడు కురువ.ఎల్లయ్య,తదితర నాయకులు మంగళవారం వాడల గ్రామం చేరుకొని శీలా రెడ్డి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించీ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని ఏపీ భవన నిర్మాణ కార్మికసంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం చైర్మన్ ఉలవల మల్లికార్జున రావుకి కర్నూలులో చాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పరిష్కారం చేయాలని వారు చైర్మన్‌కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మల్లన్న ,రహిమాన్,కృష్ణ ,ఆనంద్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుదూ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో నమోదు అయినటువంటి. కార్మికులకు 2019నుండి సహజ మరణం, ప్రమాద మరణం, పెళ్లి కానుక,అంగవైకల్యం, ప్రసూతి సహాయం, సంబంధించి నటువంటి అన్ని క్లైములు గత ప్రభుత్వం జీవో నెంబర్ 17ని తీసుకొచ్చి నిలిపివేయడం జరిగిందన్నారు. దీని వలన కార్మిక కుటుంబాలు సహాయము కార్మికులు అనేక ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వస్తే భవన నిర్మాణ సంక్షేమ చట్టాన్ని పునర్దిస్తాము అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఇప్పటికైనా కార్మికులను దృష్టిలో ఉంచుకొని జీవో నెంబర్ 17రద్దుచేసి భవనిర్మాణ సంక్షేమ చట్టాన్ని పునర్దించాలని, పెండింగ్లో ఉన్న అన్ని క్లెయిమ్స్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధిలో పరుగులు

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో పరుగులు తీస్తుందని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామనాయుడు అన్నారు. మంగళవారం ప్రదాని బహిరంగ సభ వేధిక ప్రాంగతంలో మంత్రి సత్యకుమార్‌యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాదవ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిలతో కలసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ సర్కార్ ఎలా చేసింది అందరూ చూశారన్నారు. అధికారంలోకి వచ్చిన డబుల్ ఇంజన్ సర్కార్ ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు పించన్లు 4వేల రూపాయలు, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, మూడు సిలిండర్లు ఉచితంగా ఇ వ్వడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగి ఒదన్నారు. పోలవరం పరుగులు తీస్తుందని, అమరావతి నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెద్దఎత్తున తరలి వస్తున్నాయని తెలిపారు. ప్రదాని మోడీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్రంలో ప్రజలకు ఎటువంటిఇబ్బందులు లేకుండా అన్ని సమకూరుస్తున్నారన్నారు. గత 5సంవత్సరాలు రాష్ట్రంలను వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించ్చిందని సాగునీటి ప్రాజెక్టులకు పూర్తి నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల అవసరాలను గుర్తించి సాగునీటి ప్రాజెక్టులపై దృష్టిసారించడం జరిగిందని హంద్రీనివా నీటి ద్వారా ఇప్పటికే 299 చెరువులను నింపామన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం కూడా విడదల వారిగా చేపడతామన్నారు. ఈనెల 16 ప్రదాని కర్నూలు నగరంకు వస్తున్నారని ప్రదాని రాకను పురష్కరించుకొని అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రదాని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జీఎస్టీ ప్రయోజనాలను ప్రజలకు చేరవేయాలి : సవిత

విశాలాంధ్ర - ఆలూరు : జీఎస్టీ ప్రయోజనాలను ప్రజలకు చేరవేయాలని మంత్రి సవిత అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి సవిత మాట్లాడుతూ దేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జీఎస్టీని ప్రజలకు మరింత ఉపయోగకరంగా రూపొందించారు. ప్రజల్లో ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకే రేపు జిల్లాకు రానున్నారు అని పేర్కొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి మాట్లాడుతూ ఈనెల 16న జరగబోయే నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని, నియోజకవర్గం నలుమూలల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వేదవతి, నగరుడోనా ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, దేవనకొండ మండలంలో హంద్రీనీవా కాలువ నుంచి తాగునీటి,సాగునీటి సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంతం శివప్రసాద్, నియోజకవర్గ అబ్జర్వర్ నాగరాజు, మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, బెంగళూరు కిషోర్, బలిజ కార్పొరేషన్ చైర్మన్ సత్తిబాబు, జనసేన అధ్యక్షులు రంజిత్, బిజెపి అధ్యక్షులు వెంకట రాముడు. టిడిపి మండల కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలు అమలు పరచడంలో మోడీ విఫలం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హొదా అమలు పరచడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయి నాథ్ విమర్శించారు. మంగళవారం సప్తగిరి లాడ్జిలో ఏర్పాటు చేసిన మీడియాతో ఆయన మాట్లాడుతూ నాడు ప్రత్యేక హొదా, విభజన హామీలు చేస్తామని వట్టి మాటలు చెప్పిన నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ కర్నూలు పర్యటన ఎలా చేస్తారని గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ డిసిసి ఉపాధ్యక్షులు కౌన్సిలర్ దిలీప్ దోకా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి రావు, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్ పాల్గొన్నారు.

మోదీ రాకతో ఒరిగిందేమీ లేదు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి ప్రత్యేక హొదా, బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ, రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధుల కేటాయింపు, సంవత్సరానికి యువతకు 2కోట్ల ఉద్యోగాలు,తదితర హామీలను విస్మరించిందని, ప్రధాని మోదీ జిల్లా పర్యటనతో ఒరిగేదేమీ లేదని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష విమర్శించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిలాని భాష మాట్లాడారు.. సమావేశంలో ఎస్సి సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, యూత్ కాంగ్రెస్ నాయకురాలు రాజేశ్వరి, బస్తిపాడు దస్తగిరి పాల్గొన్నారు.

మగ పిల్లలు పుట్టలేదని మనస్తాపం చెందిన యువకుడు



విశాలాంధ్ర - ఆదోని రూరల్: తనకు మగ పిల్లలు పుట్టలేదని మనస్తాపం చెందిన యువకుడు గూడ్స్ కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని మదిరి గ్రామంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గంపల ఈరప్ప కుమారుడు కొరియ గంపల సోమ (31)అను యువకుడు ఇస్వి ఆర్ఎస్ దగ్గర కేఎం నెంబర్ 501/18-20 వద్ద మంగళవారం సుమారు మధ్యాహ్నం గం,13:05లకు గూడ్స్ కింద పడి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. గత 8ఏళ్ల క్రితం పెళ్లయి ఏడాదిలోపు కూతురు పుట్టి, నాటి నుంచి మగ పిల్లలు పుట్టలేదని కుటుంబ సభ్యులతో పలుమార్లు మృతుడు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య కూతురు ఉంది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పాఠశాలలుకు రెండు రోజులు సెలవులు

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : కర్నూల్ జిల్లా పర్యటనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనలో భాగంగా రెండు రోజుల పాటు ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేటు హై స్కూల్స్ సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సామెల్ పాల్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ జిల్లా పర్యటనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16వ తారీకు వస్తున్న సందర్భంగా రెండు రోజులపాటు సెలవు ప్రకటించినట్లు వారు తెలిపారు. స్కూలు అనంతరం ఎఫ్2 పరీక్షలు 21, 22 తారీకుల్లో యధావిధిగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

నేడు జరిగే నిరసన జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హొళగుంద: ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్ 15వ తేదీ జరిగే కార్యక్రమం విజయవంతం చేయాలని కరపత్రాలను వామపక్షాల నాయకులు మంగళవారం విడుదల చేశారు. హొళగుంద సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, సిపిఐ ఎమ్మెల్సీ కార్యదర్శి సవరప్ప వారు మాట్లాడుతూ మోడీ గో బ్యాక్ నల్ల బ్యాడ్జి జెండాలతో ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వామపక్ష పార్టీలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టుల రూప కర్త సుబ్బరాయుడు మృతి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టుల రూపకర్త రిటైర్డ్ ఇంజనీరు సుబ్బనాయుడు అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం నగరంలోని శ్రీ చక్ర హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ కోలుకేలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. రిటైర్డ్ ఇంజనీర్ సుబ్బారాయుడు నిత్యం కారువు కాటకాలతో, వలసతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వెనుకబడిన రాయలసీమకు సాగు నీటి ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆయన అనేక ప్రాజెక్టు రూపకల్పన కృషిచేశాడు. గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులు నిర్మాణం చేపడితన కర్నూలు జిల్లా సస్యశ్యామలం అవుతుందని కలలు కన్నాడు. ప్రాజెక్టు రూపకల్పన చేసి ప్రభుత్వంకు అందచేశాడు.

సుబ్బరాయుడు మృతికి సంతాపం : రిటైర్డ్ ఇంజనీరు ఆయన మృతి తీరని లోటని సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, రాముడు ,రిటైర్డ్ టీచర్ రత్నం ఏసోఫ్, ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేధిక కన్వీనర్ బస్తిపాడు రామకృష్ణారెడ్డి, ఆర్కెడెవిడ్‌లు సుబ్బరాయుడు ఇంటికి వెళ్ళి బౌతిక కాగాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియచేశారు. రాయలసీమ ముద్దుబిడ్డ, ప్రజా నాయకుడు, అభ్యుదయ వాది, నీటి పారుదల ప్రాజెక్టుల పోరాట యోధుడు ఇంజనీర్ సుబ్బారాయుడు మరణం రాయలసీమకు తీరనిలో టన్నారు. కానీ ఆయన ఆశయాలు, ఆయన కలలు, ఆయన రూపకల్పనలు ఈ భూమి మీద శాశ్వతంగా నిలిచిపోతాయని కొనియాడారు.

ఇంజనీర్ సుబ్బరాయుడు మృతికి ప్రగాఢ సంతాపం : కె రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన, నిర్మాణం కోసం కృషి చేసిన విశ్రాంత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం.సుబ్బరాయుడు మృతి పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మంగళవారం తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. రాయలసీమ నీటి పారుదల ప్రాజెక్టుల స్థితిగతులు, తుంగభద్ర నదీ జలాలను సద్వినియోగం, వేదవతి ఎత్తిపోతల, గుండ్రేవుల రిజర్వాయరు నిర్మాణాల గురించి సుబ్బారాయుడు ఎంతో ఆలోచించేవారన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కె.సి.కెనాల్, శ్రీశైలం కుడిబ్రాంచి కాలువ, తెలుగుగంగ ప్రాజెక్టుల పరిధిలో ఇంజనీర్‌గా వివిధ బాధ్యతలను ఆయన అంకితభావంతో నిర్వహించారని తెలిపారు. పదవీ విరమణ తర్వాత కూడా ఆయన ఆలోచనలు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చుట్టూనే సాగేవని.తన వృత్తి పట్ల అంకితభావం, కరవు పీడిత రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం పరితపించిన సుబ్బరాయుడు మరణం బాధాకరమన్నారు. ఇంజనీర్ సుబ్బరాయుడు మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాట్లు పేర్కొన్నారు.

బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఈడీ కళాశాలలు ధనార్జనే ధ్యేయంగా ఉన్నాయని ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ ఆరోపించారు. మంగళవారం యూనివర్సిటీ ముఖ ద్వారం వద్ద బీఈడీ కళాశాలలు వసూలు చేసే డబ్బులు, సీట్లను తూకంలో చూపిస్తూ వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఈడీ కళాశాలలు పూర్తిగా అవినీతిమయమయ్యాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిబంధనలు, ఎన్సీటీఈ నిబంధనలు తుంగలో తొక్కి, యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఈడీ కళాశాలల యాజమాన్యాలు తమ సొంత నిబంధనలను ఏర్పాటు చేసుకొని, వారి సొంత నిర్ణయాలు అమలు చేస్తూ, కళాశాలలను నడుపుతున్నారని అన్నారు. బీఈడీ సీట్లను స్థానిక విద్యార్థులకు కాకుండా ఇతర రాష్ట్రాలైన బీహార్,ఒడిస్సా,మణిపూర్,అస్సాం పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల వారికి సీట్లు కేటాయించి, వారి నుంచి ఒక్కొక్క సీటు దాదాపు రూ.లక్ష50వేలు అమ్ముకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు ఆలీ,ప్రశాంత్,ఈశ్వర్, శివ నాయక్, ఏఐఎస్ఏ నాయకులు రాము, శ్రీనాథ్,యశ్వంత్,చిన్న,మధు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలు సాధారణమే

విశాలాంధ్ర-హొళగుంద: హొలాగుందలో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన వార్తకు మంగళవారం స్పందించిన ఐడిఎస్ అంగన్వాడి సూపర్వైజర్ శిబా రాణివిచారణ చేపట్టారు. బాధిత ఇంటి పరిసరాలు ప్రజలతో విచారించి విద్యార్థి తల్లిదండ్రులతో చర్చించి విచారణ చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ శిబా రాణి విశాలాంధ్రతో మాట్లాడుతూ తమకు ఎవరు ఇప్పటివరకు ఫిర్యాదించలేదని పోలీస్ స్టేషన్లో కూడా కేసు నమోదు కాలేదన్నారు. విద్యార్థినీ ఆరోగ్యంగా ఉందని తల్లిదండ్రులు సమాచారం ఇచ్చారని లైంగిక దాడులు జరిగినట్లు ఎవరు తమకు ఇంతవరకు ఫిర్యాదించలేదని స్పష్టం చేశారు. లైంగిక దాడి జరిగిన పుకార్ల, వదంతులు సమాచారాన్ని ఖండించారు. ప్రజలు తప్పుడు పుకార్లను,వదంతులను నమ్మవద్దని కుటుంబ కలహాలు సాధనమేనని కనికావేశంలో అలా జరిగి ఉంటుందని ఇది దురదృష్టకర సంఘటనగా కొట్టి పారేశారు. బాలికల రక్షణ కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎవరికి ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుని బాలికలను హాస్టల్లో చేర్పిస్తామని వసతులు కల్పిస్తామనిస్పష్టం చేశారు. విద్యార్థిని పై కంప్యూటర్ ఆపరేటర్ లైంగిక దాడి చేశారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు.

షెడ్యూల్డ్ కులాలకు పరిస్కారం చూపాలి

విశాలాంధ్ర - ఓర్వకల్లు : కేంద్ర ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల ఉచిత విద్యా పథకం శ్రేష్ఠకు స్థానికత వర్తించే అంశానికి త్వరలో పరిస్కారంచూపాలని పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొల్లెపోగు నరసింహ రాజు ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ కి వినతిపత్రం ఇచ్చారు శ్రేష్ట విద్యార్థులకు జీ.ఓ. ఎమ్మెస్.నం:20 నుండి మినహాయించి, స్థానికతని వర్తింప చేయాలనీ ఇతర రాష్ట్రాల్లో చదివిన శ్రేష్ఠ విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఎస్సి విద్యార్థులు శ్రేష్ఠ ఉచిత విద్యా పథకం ద్వారా ఇతర రాష్ట్రాల్లో చదవటం మూలంగా స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక ఇంజనీరింగ్, వైద్య విద్య లాంటి ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్య కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కరించమని పేరెంట్స్ అసోసియేషన్, అరుంధతి ఫౌండేషన్ సభ్యులు మంత్రిని కోరారు. మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ ఈ విషయం నా దృష్టికి వచ్చిందని రాష్ట్రపతి ఉత్తర్వులునందున జీ.ఓ.ని సవరణ చేయాల్సిన అవసరం ఉన్నదని త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. మంత్రిగారిని కలిసిన వారిలో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, అరుంధతి ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్,ప్రకాష్,రాముడు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

మోడీ పర్యటనను అడ్డుకుంటాం

విశాలాంధ్ర - ఆలూరు : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనను అడ్డుకుంటామని రైతు సంఘం తాలూకా కార్యదర్శి చాపల గోపాల్ తెలిపారు. మంగళవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు కొనసాగిస్తోందని, పంటలకు కనీస మద్దతు ధరలు ఇవ్వడంలో విఫలమైందని, డీజిల్, విత్తనాలు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో మోడీ రాష్ట్ర పర్యటనకు రైతులు వ్యతిరేకంగా ఉద్యమిస్తారని ఆయన తెలిపారు. డబల్ ఇంజన్ సర్కార్ పై తీవ్రంగా విమర్శించారు. జీఎస్టీ అమలు వల్ల రాష్ట్రాలకు నష్టం జరుగుతోందని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హొదా ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. జీఎస్టీ తగ్గించినట్టు గొప్పలు చెప్పుకుంటున్నా, ప్రజలకు ఎలాంటి ఉపశమనం కలగలేదని ఆయన మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తామని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు.

శిథిలావస్థకు చేరుకున్న రాజీవ్ గృహకల్ప : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు : నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ 36వ వార్డులలో ఉన్న రాజీవ్ గృహకల్ప ఇండ్లను శిథిలావస్తకు చేరుకున్నాయని ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి తెలిపారు, మంగళవారం నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావుతో కలసి పరిశీలించడంలి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప సుమారు 1500కుటుంబాలు నివాసం ఉంటున్నారన్నారు. గృహాలు శిథిలావస్థకు చేరి ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఆందోళన చెందుతున్నారు. కొన్నిఅపార్ట్మెంట్లకు వాటర్ ట్యాంకులు లేవని, కొన్నింటికి ఉన్నా పగిలిపోవడం లీకు కావడం, పైపులు సరిగలేక పోవడం వలన ఈ అపార్ట్మెంట్లో ఇన్నర్ పైపు లైన్ చేసినందుకు లీకులు అవుతున్నాయన్నారు. గృహాలకు మురుగునీరు పైపులు, లెట్రిన్ పైపులు పగిలిపోవడం మురుగునీరు చెత్త చెదారం పేరుకొని పోయి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. రోడ్డు పక్కనే చెత్తంతా చెదారం పేరుకుపోయిందరి ఇక్కడ ఈగలు ,దోమలు చేరి ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు డెంగు మలేరియా రావడానికి కారణం అవుతుందన్నారు. సిమెంటు పెక్కులుగా ఊడిపోయి కడ్డీలు కూడా బయటపడి శిథిలావస్తకు చేరాయన్నారు. అందులో భాగంగానే ఇక్కడ సుమారు 3000 మందికి పైనే జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సుమారు 14 ట్రాన్స్‌ఫారంలు ఉన్నాయని వాటికి వద్ద చుట్టు ప్రహరీ లేకపోవడం వలన ప్రమాదం పొంచి ఉందన్నారు. కరెంటు ట్రాన్సారాల దగ్గర అపాయం జరగకుండా రక్షణ వలయం నిర్మించాలని ,పిచ్చి మొక్కలు తొలగించాలని శిథిలావస్తకు చేరుకున్న గృహాలను సరిచేయాలని లేనిపక్షంలో సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో కాలనీవాసులను కలుపుకొని ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి రామాంజనేయులు కాలనీవాసులు చంద్ర,రాముడు ఖలీల్ హుస్సేన్ పీరా విజయ్ మబ్బులు భాష సూరి షాకీర్ మొదలగు వారు పాల్గొన్నారు.

ఇంజనీరు సుబ్బారాయుడు మృతికి సంతాపం

విశాలాంధ్ర - కర్నూలు : నీటిపారుదల రంగంలో నిష్ణాతులైన రిటైర్డ్ ఇంజనీరు సుబ్బరాయుడు మరణం వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు తిరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య,జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్. మునెప్ప, లెనిన్ బాబు ఒక ప్రకటనలో సిపిఐ జిల్లా సమితి తరపున వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని,వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. సాగునీటిపారుదల రంగంలో వారు చేసిన కృషిని కరువు సీమకు సాగునీరు త్రాగునీరు అందించడానికి,కరువుసీమ భూములు నీటితో తడపడానికి, జిల్లాలో పశ్చిమ ప్రాంత ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించడానికి వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు లను రూపకల్పన చేసిన గొప్ప నిపుణులు సుబ్బారాయుడని వారు తెలియజేశారు. కర్నూలు నగరంలోని హాస్పిటల్ నందు అనారోగ్యముతో మరణించడం రాయలసీమ రైతాంగానికి ఆయన మృతి తీరనిలోటని వారు అన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - కర్నూలు : సెప్టెంబర్ 19వ తేదీ కర్నూలు నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి అండర్-19 పోటీల్లో బాలికల విభాగంలో సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల విద్యార్థినులు గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినులను మంగళవారం సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వై.ఇన్నమ్మ, ప్రిన్సిపాల్ ఎన్.మాధవీలతలు అభినందిచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వై.ఇన్నమ్మ మాట్లాడుతూ అండర్-19లో తమ విద్యార్థినులు మహేశ్వరి, మేఘన, ఉషారాణి, హారిక, మాజీతా మెహరూన్, ఇంద్రాణి, సింధుమీనన్, ఎం.రహిమా, ఎస్.అలిషా ఉశేన్ బంగారు పతకాలు సాధించారని తెలిపారు. అలాగే అండర్-17 బాలికల విభాగంలో ఎంఆర్ నక్షత్ర బంగారం పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. వెంకటం శ్రీవల్లి ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం సాధించినట్లు చెప్పారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో జరిగే అండర్-19 రాష్ట్రస్థాయి పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అండర్-17 రాష్ట్రస్థాయి పోటీలు ఏలూరులో జరుగుతాయని తెలిపారు. తైక్వాండో క్రీడ బాలికలకు ఎంతో ముఖ్యమని, ఆత్మరక్షణకు నేర్చుకోవాల్సిన క్రీడ తైక్వాండో అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా బహుమతులు సాధించి కాలేజీకి, తల్లిదండ్రులకు, కోచ్ షబ్బీర్ హుస్సేన్‌కు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం తైక్వాండో కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్‌ను కరస్పాండెంట్ వై.ఇన్నమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుందరి, పిడి ఎస్.శ్యామల, తైక్వాండో కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ ఇండియా అరకు ఇన్‌స్టంట్ కాఫీ విడుదల

విశాలాంధ్ర - కర్నూలు: టాటా ఉత్పత్తి అయిన ఆర్గానిక్ ఇండియా, ఇటీవల అరకు ఇన్‌స్టంట్ కాఫీని విడుదల చేసింది. ప్రీమియం 100% అరబికా కాఫీతో తయారు చేయబడిన సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ మిశ్రమం ఇది. అత్యంత సహజమైన అరకు వ్యాలీ భూముల నుండి తీసుకోబడిన ఈ ఉత్పత్తి నైతికంగా సాగు చేసిన సేంద్రీయ పదార్థాల వేడుక. పర్యావరణం, స్థానిక సమాజాలసాధికారత పట్ల బ్రాండ్ అచంచలమైన నిబద్ధతకు ఈ ఆవిష్కరణ ఒక నిదర్శనం. నిబద్ధతతో రూపొందిన ఈ ఇన్‌స్టంట్ కాఫీ కేవలం పానీయం కంటే ఎక్కువ - ఇది ప్రతి కప్పులో కలిపిన స్వచ్ఛత, స్థిరత్వం, సంస్కృతి మిశ్రమం. ఆర్గానిక్ ఇండియా అరకు కాఫీ 100శాతం ప్రీమియం అరబికా బీన్స్‌తో తయారు చేయబడింది. ఇది రుచికరమైన ఫ్రూటీ, చాక్లెట్ నోట్‌తో గొప్ప, మృదువైన సువాసనను అందిస్తుంది. అరకు లోయలో ఎత్తైన ప్రాంతాలు అంటే సుమారు 3000 అడుగుల ఎత్తులో పెరిగిన ఈ ఉత్పత్తి దాని విభిన్న మూలం నుండి దాని ప్రత్యేక గుర్తింపును పొందింది. ఈ ప్రాంతం సారవంతమైన నేల, చల్లని వాతావరణం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు ప్రకృతి, కాఫీ రెండింటినీ ఆరాధించే వారికి దీనిని ఒక ప్రత్యేకమైన ఎంపికగా చేస్తాయి. అరకు లోయ నుండి కాఫీని సేకరించడం ద్వారా, బ్రాండ్ ఉత్పత్తినిపెంచుతోంది. ఇది స్థానిక గిరిజన రైతులకు వారి గొప్ప వ్యవసాయ వారసత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా సంరక్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుందని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్డ్ బేవరేజెస్, ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ దాస్ అని అన్నారు. ఈ ఉత్పత్తి 50 గ్రాముల ధర రూ.500. ఆర్గానిక్ ఇండియా వెబ్‌సైట్, అమెజాన్, ఆర్గానిక్ ఇండియా స్టోర్‌లతో సహా వివిధ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది.

వైసీపీ దుష్ప్రచారాన్ని ప్రజల్లో తిట్టి కొట్టాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజల్లోకి వెళ్లి తిప్పి కొట్టాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దకడబూరులోని నరవ రమాకాంతరెడ్డి స్వగృహం నందు టీడీపీ మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉమ్మడి కర్నూలు జిల్లాకు వస్తున్న నేపథ్యంలో పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాల నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి వెళ్లి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కన్న, సొసైటీ సభ్యులు నరసన్నలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 15, అక్టోబరు 2025

విద్యార్థి ఉన్నతికి పర్సనాలిటీ డెవలప్మెంట్ ముఖ్యం

వాణిజ్య అధ్యాపకులు డాక్టర్ బి. ప్రతిమ

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : విద్యార్థి తన జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలంటే పర్సనాలిటీ డెవలప్మెంట్ ముఖ్యమని రాజమండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం అధ్యాపకురాలు డాక్టర్ బి. ప్రతిమ పేర్కొన్నారు. మంగళవారం క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ విభాగం సమన్వయకర్త డాక్టర్ వై. రాజశేఖర్ అధ్యక్షతన వ్యక్తిత్వ వికాసం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రధాన వక్తగా హాజరైన డాక్టర్ బి. ప్రతిమ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైందని ఈ దశలోనే మంచి ఉద్యోగ అవకాశాలు రావాలంటే విద్యార్థులు తప్పకుండా పర్సనాలిటీ డెవలప్మెంట్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మధ్య కాలంలో విద్యార్థులు హెయిర్, డ్రెస్ మెయింటెనెన్స్ లో చాలా తేడాలు ఉన్నాయని ఇవన్నీ కంపెని హెచ్ఆర్ లు గమనిస్తుంటారన్న విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఏ సందర్భంలో ఏ డ్రస్సు వేసుకోవాలో కూడా తెలిసి ఉండాలన్నారు. డీన్ డాక్టర్ అక్తర్ భాను మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని విద్యార్థులు ఎక్కడైనా ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు అధికారులు మొదట్లోనే గమనిస్తూ ఉంటారన్న విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్ డాక్టర్ నాగరాజ్ శెట్టి, క్లస్టర్ యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ ఎస్. ఎం. భాష, డాక్టర్ మల్లయ్య, డాక్టర్ నాగ్ అరుణ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ, చంద్రబాబు దృష్టికి మదాసి - మదారి కురువల సమస్య తీసుకెళ్లండి

విశాలాంధ్ర -హొళగుంద: ఆలూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మను, ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిని కలిసి రాష్ట్రంలో మదాసి మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ జారీ విషయంలో జరుగుతున్న జాప్యం పై మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ సందర్భంగా తాలూకా కన్వీనర్ కొడికి రాజు ప్రధాన కార్యదర్శి పెద్దహ్యేట మల్లయ్య మాట్లాడుతూ మాదాసి మాదారి కురువ వర్గానికి ఎస్సీ కుల సర్టిఫికెట్ జారీ విషయంలో రెవెన్యూ శాఖ నుండి జరుగుతున్న జాప్యం తొలగించి, తక్షణ చర్యలు తీసుకోవలసిందిగ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలలో మాదాసి మాదారి కురువ వర్గానికి చెందిన ప్రజలు చాలా కాలంగా ఎస్సీ కుల సర్టిఫికెట్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. అయితే, స్థానిక రెవెన్యూ అధికారులు ఈ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. అంతేకాక, కొందరు అధికారుల నిర్లక్ష్యం లేదా అవగాహన లోపం కారణంగా, మాదాసి మాదారి కురువ ఎస్సీవర్గానికి చెందిన అభ్యర్థులకు ఎలాంటి విచారణ లేకుండా కురుబ కురుమ పబి సిబి 11కుల సర్టిఫికెట్లు జారీ చేస్తున్నార నీఅన్నారు. దీని వలన విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలలో హక్కుగా దక్కాల్సిన ప్రయోజనాలు కోల్పోతున్నారనీ అందువల్ల, మాదాసి మాదారి కురువ వర్గానికి సంబంధించి సక్రమమైన కుల ధృవపత్రాల జారీకి తగిన ఆదేశాలు జారీ చేసి, అధికారులు జాప్యం లేకుండా పని చేయాలని కోరారు. కురువల సమస్యలపైముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కూడా నివేదించి, ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవలసిందిగ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రంగన్న, హనుమప్ప బెల్లం రాజు, ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్, శ్రీధర్, శరణ, మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం 7వ వార్డు నందు వార్డ్ ఇంచార్జ్ సైలాబ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి స్మార్ట్ రేషన్ కార్డులను టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులమతాలకతీతంగా సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తున్నామని, అదేవిధంగా 'క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయని, దీంతో పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, పోర్టబులిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు. అనంతరం డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , ఉప్పరి సురేష్ , బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా, మైనారిటీ నాయకులు గఫార్, సద్దాం,. అబ్దుల్లా, అఫ్జల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాటిల్ నాణ్యతను గుర్తించడానికి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్

విశాలాంధ్ర - బనగానపల్లె: నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టినటువంటి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకొని మద్యం బాటిల్ ను స్కాన్ చేస్తే మద్యం బాటిల్ నాణ్యతను తెలుసుకోవడానికి వీలవుతుందని అలాగే కల్తీ మధ్యమా ప్రభుత్వం తయారుచేసిన మధ్యమ అన్న విషయాన్ని తెలుసుకోవడానికి వీలుగా యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని బనగానపల్లె ఎక్సైజ్ సీఐ సతీష్ ఎస్సై కమలాకర్ లు తెలిపారు. మంగళవారం నాడు బనగానపల్లె పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చరవాణిలో ప్లే స్టోర్ ద్వారా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్లోడ్ చేసుకుని మద్యం దుకాణాలలో కొనుగోలు చేస్తున్నటువంటి మద్యం బాటిల్ను స్కాన్ చేస్తే నాణ్యత ఉన్న బాటలా కాదా అన్న విషయం అక్కడికక్కడే తెలుస్తుందని వారు చెప్పారు. బెల్ట్ షాపులు గాని నాటు సారా గాని అక్రమంగా అమ్ముతున్నట్లు తెలిస్తే తమకు ప్రజలు సమాచారం ఇవ్వాలని ఆ సమాచారాన్ని గోప్యంగా ఉంచి నియంత్రణ చేపడతామని వారు పేర్కొన్నారు. అక్రమంగా మద్యం అమ్మిన 8008828467,9440902589 సంప్రదించవలసిందిగా ఎక్సైజ్ శాఖ అధికారులు కోరారు.

ఉప కాలువల పరిశీలన

విశాలాంధ్ర - రుద్రవరం : తెలుగు గంగ ఉపకాలవలను ఇంజనీర్ శిరీష మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగంగ ప్రధాన కాలువకు 3500 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందన్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ఎక్కడైనా ఉప కాలువలకు గండ్లు పడ్డాయి లేదా అన్నదానిపై, నీరు వృధాగా ఎక్కడైనా పారుతుందా దానిపై కాలువలను పరిశీలించడం జరిగిందన్నారు. వ్యవసాయ రైతులు నీటిని వృధాగా కాకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. ఆమె వెంట తెలుగంగ సిబ్బంది ఉన్నారు.

మోడీ పర్యటనను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: భారతీయ ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16న కర్నూలు జిల్లాలో చేపట్టే పర్యటనను జయప్రదం చేద్దా మని టీడీపీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆదికృష్ణమ్మ తెలిపారు. మంగళవారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించబడుతున్న జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో పాటు మరికొందరు మంత్రులు హాజరవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజలకు జీఎస్టీ సంబంధిత అవగాహన సేవింగ్స్ అవకాశాలు మరియు దేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రజల పాత్ర గురించి వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.అతిరత మహారతులు ప్రసంగించే సందేశం ప్రతి ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రజానీకంపై ఉందన్నారు. కర్నూలు నగరంలోని రాగ మయూరి ప్రాంగణంలో ఉదయం నుండి ప్రారంభమవుతుందని కూటమి కార్యకర్తలకు ఆహ్వానం పలికారు. మాజీ ఎంపీపీ మురళి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి సమస్యలు

విశాలాంధ్ర -హొళగుంద : ఆలూరులో టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూటమి నాయకుల సమన్వయ కమిటీకి విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థిక బలహీన వర్గాల, చేనేత జోళి శాఖ మంత్రి వర్యులు సవితని, రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్‌ని ,రాష్ట్ర వాల్మీకికార్పొరేషన్ చైర్మన్ కపట్రాల బొజ్జమ్మని హొళగుంద టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గో.విండ్ గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు మాత్రం దృష్టికి తీసుకెళ్లారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరన్న గౌడ, ఈడిగ రాజేంద్ర గౌడ్,బిజె పోంపాపతి, దుబ్బ ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, దిడ్డి నాగప్ప, పాల్గొన్నారు.

జిఎఫ్‌సి లెక్చరర్‌ని విధుల నుండి తొలగించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓకేషనల్ విభాగానికి చెందిన జి.ఎఫ్.సి లెక్చరర్‌పై విద్యార్థులను అవమానకరంగా తీవ్రంగా దుర్భాషలాడిన జి.ఎఫ్.సి లెక్చరర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఏఐఎస్ఎ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులు బహిష్కరించి కళాశాల ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు జునైద్ బాషా, ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఎస్. నాగార్జున, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజా, ఉపాధ్యక్షుడు దినేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానం పంచాల్సిన బాధ్యత ఉన్న లెక్చరర్ ఒక అజ్ఞానిలా, అనాగరికుడిలా ప్రవర్తించడం విచారకరమని విద్యార్థులను ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ విధమైన ప్రవర్తన వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉందిని గతంలో కూడా అనేకమంది విద్యార్థులు ఆయన ప్రవర్తనపై ఫిర్యాదులు చేసినా మార్పు రాలేదని, ఇప్పుడు 60 మంది విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు తీసుకోలేదని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించారు జి.ఎఫ్.సి లెక్చరర్ సుధాకర్‌ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రిన్సిపాల్ సుంకన్నకి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోకపోతే, విద్యార్థి సంఘాలు ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలను ముట్టడించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఆత్మకూరు మండల అధ్యక్షులు సాయి తేజ జగదీష్ వెంకటేష్ గర్ల్స్ కన్వీనర్ సుజాత సాయి, వర్ధన్, రామ్, రాజు.తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన

గురురాజ స్కూల్ క్రీడాకారులు

అభినందించిన శాప్ చైర్మన్ రవినాయుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గురురాజ స్కూల్ క్రీడాకారులు ఈనెల 13న ఉమ్మడి కర్నూలు జిల్లా అవుట్ స్టేడియంలో జరిగిన అండర్ 19 ఎస్.జిఎఫ్ జిల్లాస్థాయి బేస్ బాల్ క్రీడల్లో కరిముల్లా, కృప, క్రికెట్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో బి.ధరణి, చంద్రకళ, గగన తదితరులు జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి బేస్ బాల్, క్రికెట్ పోటీలకు ఎంపికకావడంతో గురురాజ క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులను శాప్ చైర్మన్ రవినాయుడు అభినందించారని, గురురాజ పాఠశాల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు. బేస్ బాల్ క్రీడకు పుల్లయ్య, క్రికెట్ క్రీడకు డీపీ రాజు కోచ్‌లుగా వ్యవహరిస్తారని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఆర్‌పై అవగాహన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం హృదయ శ్వాస కోస పునర్జీవన చర్య (సిపిఆర్) పై ప్రభుత్వ ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలోని బృందం అవగాహన కల్పించింది. ఎవరైనా శ్వాస తీసుకోకుండా లేదా గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు చేసే చికిత్స విధానమని డాక్టర్ సుజాత తెలిపారు. మెదడు మరియు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్త ప్రసరణ జరిగేలా చూసి వ్యక్తి శ్వాస తీసుకోవడం వరకు ప్రాణాలను కాపాడటం అని ఆమె అన్నారు. చాతిని గట్టిగా నొక్కడం కృత్రిమ శ్వాస కల్పించడం సి పి ఆర్ లో ముఖ్య భాగమన్నారు. చెస్ట్ పెయిన్ వచ్చినప్పుడు ప్రాథమికంగా ప్రతి ఒక్కరూ ముందుగా సిపిఆర్ చేయాల్సి ఉంటుందన్నారు. దీనివల్ల కొన్ని ప్రాణాలైనా కాపాడవచ్చు అన్నారు. కనీసం ఒక నిమిషానికి 100 పర్యాయాలు సిపిఆర్ చేసినట్లయితే రోగి ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

మైనింగ్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో గల టిడిపి నాయకుడు, మాజీ ఎంపీటీసీ అంబాల రామకృష్ణారెడ్డిని మైనింగ్ యాజమానులు, ట్రాక్టర్ యజమానులు కలిసి మైనింగ్ రాయల్టీ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మాజీ ఎంపీటీసీ అంబాల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనింగ్ యజమానులు, ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

తాగునీరు వృధా.. పట్టదా ఎవరికి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలోని సుంకులమ్మ గుడికి వెళ్లే రస్తారో కాఫీ పొడి రమణయ్య ఇంటి సమీపంలో ప్రధాన రహదారి పైనే త్రాగు నీరు సరఫరా అవుతున్న పైపులైను పగిలిపోయి నీరు వృధాగా పోతుంది. గత పది రోజులుగా నీరు వృధాగా పోతున్న విషయం ఆ కాలనీవాసులు స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేసినప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోలేదనీ కాలనీ వాసులు అంటున్నారు . అధికారులు వెంటనే స్పందించి తాగునీరు వృధా ను అరికట్టాలని కాలనీవాసులు కోరుకున్నారు.

ఆశ్రమం చేరిన అభాగ్యురాలు

మానవత్వాన్ని చాటుకున్న స్ఫూర్తి సేవా సమితి

విశాలాంధ్ర -డోన్ : డోన్ పట్టణం కొండపేట 12వ వార్డులో బోయ రంగమ్మ అనే వృద్ధురాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితం అవ్వగా, ఎవరు లేని వృద్ధురాలి పరిస్థితి గురించి స్థానికులు స్ఫూర్తి టీమ్‌కి సమాచారం అందించారు. స్ఫూర్తి సభ్యులు మంగళవారం వృద్ధురాలి పరిస్థితి గమనించి సంరక్షణ నిమిత్తం అనంతపురం జిల్లా, నార్పల వద్ద గల చెన్నకేశవ వృద్ధాశ్రమం వృద్ధురాలు రంగమ్మను చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమానికి స్ఫూర్తి సభ్యులు కొంత ఆర్థిక సాయం అందించారు. అభాగ్యురాలిని ఆశ్రమంలో చేర్పించిన స్ఫూర్తి సభ్యులను స్థానికులు అభినందించగా,వృద్ధురాలిని ఆశ్రమంలో చేర్చుకున్న చెన్నకేశవ ఆశ్రమ నిర్వాహకులకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు, సభ్యులు ఉప్పర్లపల్లి భాస్కర్, మోహన్ రెడ్డి, నారాయణ స్వామి,ఆశ్రమ నిర్వాహకులు స్రవంతి తదితరులు పాల్గొన్నారు

ఏర్పాట్ల పరిశీలనలో సూరం భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఈనెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు పర్యటనలో భాగంగా నన్నూరు టోల్గేట్ సమీపంలో రాగ మయూరి వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కార్యక్రమాలను టిడిపి సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మదిరి భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నేతలు అచ్చం నాయుడు,నిమ్మల రామా నాయుడు,బీదర్ రవిచంద్ర,టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లవి శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిశారు. దేశంలోనే విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమము అభివృద్ధి సమపాలనలో అమలవుతుందని వైసిపి పార్టీ కార్యకర్తల మాటలు ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనను జయప్రదం చేసే విధంగా కూటమి ప్రతి కార్యకర్త కదలి రావాలని కోరారు.

నూతన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం

విశాలాంధ్ర -హొళగుంద: పెద్దహ్యట ప్రాథమిక పాఠశాలకు మెగా డీఎస్సీ 2025 ద్వారా మా పాఠశాలకు 03 నూతన ఉపాధ్యాయులు రావడంతో విద్యార్థిని విద్యార్థినీలు విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందం వ్యక్తం చేశారు. విద్యా కమిటీ చైర్మన్ బోయ రాము ఆధ్వర్యంలో పాఠశాలకు నూతనంగా ఉపాధ్యాయులు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలకు ప్రధానోపాధ్యాయుడిగా రవి నాయక్ ఉపాధ్యాయురాలుగా హనుమమ్మ శంకరి భాయ్‌లకు పువ్వులు జల్లుతూ శాలువా పూలమాలతో సత్కరించి పాఠశాలల్లోకి ఘనంగ ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్య కమిటీ చైర్మన్ బోయ రాము ఫీల్డ్ అసిస్టెంట్ పి.శ్రీరంగ కె.మల్లయ్య మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. పెద్దహ్యట ప్రాథమిక పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను నియమించినందుకు కూటమి ప్రభుత్వానికి విద్యార్థినీ విద్యార్థినిలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. బి.కె.వీరేష్ ,హెచ్.వీరభద్ర వార్త విలేకర్ విరుపాక్షి ,హెచ్.సోమశేఖర్ గౌడ్ మల్లికార్జున ,పంపయ్య స్వామి ,తమన్న ,శ్రీకాంత్ ,అడివప్ప ,ఈరన్న అంగన్వాడి టీచర్ మేనకరాణి ఆయా లక్ష్మీ వంట ఏజెన్సీ లక్ష్మి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 8వ రాష్ట్రీయ పోషణ మహా మాసోత్సవం

విశాలాంధ్ర - కోడుమూరు : మహిళా,శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గార్గేయపురం అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మహా మాసోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం కోడుమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గార్గేయపురం గ్రామంలోని అంగన్వాడీ 4వ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మహా మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా తల్లి-పిల్లల ఆరోగ్యం,పోషకాహార ప్రాముఖ్యత తోపాటు సమతుల ఆహారపు అలవాట్లపై ఐసిడిఎస్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఈడీపీఓ వరలక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలలో పాలు,గుడ్లు, కూరగాయలు,చిరు ధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. సూపర్వైజర్ విజయలక్ష్మి,అంగన్వాడీ కార్యకర్తలు రూతమ్మ,ప్రేమలత, కృష్ణియసమ్మ,జామిలాబీ,లక్ష్మిదేవీ, లలిత,రాఘవేంద్రమ్మ తల్లిదండ్రులు, గ్రామ మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఫిట్ ఇండియా మినీ మారథాన్ విజేతకు అభినందనలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : ఫిట్ ఇండియా మినీ మారథాన్ స్పోర్ట్స్ మీట్‌లో విజేతగా నిలిచి రజిత పథకం సాధించిన విశ్వక్‌కు పాఠశాల అధ్యాపక బృందం మంగళవారం ఘనంగా సన్మానించారు. బెంగళూరులోని జెకె వీకే గ్రౌండ్‌లో సెప్టెంబర్ 28న నిర్వహించిన ఫిట్ ఇండియా స్పోర్ట్స్ మినీ మారథాన్ మీట్‌లో కోవెలకుంట్ల పట్టణానికి చెందిన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థి విశ్వక్ అద్భుత ప్రతిభ కనబరిచి 400 మీటర్ల రేస్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు. ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొన్న విశ్వక్ ఈ విజయంతో రాష్ట్రానికి గౌరవాన్ని తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్‌తో పాటు ఉపాధ్యాయ బృందం విశ్వక్ ను అభినందిస్తూ, తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ హర్ష, ఓబులేష్‌లు విశ్వక్‌ను అభినందించారు.

మహాసభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ఈనెల 16న ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ మహాసభను విజయవంతం చేయాలని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కర్నూలు నగర అధ్యక్షులు ఎంసీ కాశన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కర్నూల్ కలెక్టరేట్ ఆవరణంలో నగర అధ్యక్షులు ఎంసి కాశన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ప్రధాన డిమాండ్ల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలలో రెండు డిఏలు, మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 12వ పిఆర్సీని నియమించాలని, అంతవరకు మధ్యంతర భృతి మంజూరు చేయాలని కోరారు. 7 నెలలుగా పెండింగ్లో ఉన్న మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల మంజూరు,మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు, ఏపీజీఎల్ఐ, పెన్షనర్ల బకాయిలు విడుదల చేయాలన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కోడుమూరు అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి మృతుజావలి,కర్నూల్ నగర కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి హరికృష్ణ గౌడు,టైపిస్టు, స్టేనోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషను జిల్లా కార్యదర్శి బంగారి, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కెసిహెచ్ కృష్ణుడు, నగర ఉపాధ్యక్షులు వరలక్ష్మి, డోన్ తాలూకా మాజీ అధ్యక్షులు కృష్ణమోహన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి దిశగా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులు శ్రీ ప్రసన్నకుమార్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యలో నాణ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ మాట్లాడుతూ "విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ప్రతిరోజు కృషి చేస్తూ తమ లక్ష్యాలను సాధించాలి. విద్య అనేది జీవితాన్ని మారుస్తుంది, కాబట్టి అందరూ పట్టుదలతో ముందుకు సాగాలి" అని సూచించారు.కార్యక్రమంలో అధ్యాపకులు విజయశేఖర్, మల్లికార్జున, చిన్న మల్లేశ్వరుడు, ఉల్గోజి రావు, బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని సభను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16న కర్నూలుకు రానున్నారని, నన్నూరు టోల్‌ప్లాజా సమీపంలో ఏర్పాటు చేసిన సభను విజయవంతం చేద్దామని ఎంపీడీఓ తాహీర్‌హుసేన్ కోరారు. చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో టిడిపి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులతో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 29 బస్సులు కేటాయించడం జరిగిందని అందులో చాగలమర్రి గ్రామానికి 8, మండలంలోని మిగిలిన 12 సచివాలయాలకు21 బస్సులు కేటాయించడమైందన్నారు. మండలంలోని పొదుపు లక్ష్మి గ్రూప్ సభ్యులు, ఎన్ఆర్ఇజిఎస్ కూలీలతో,రైతులు, ప్రజలు ఈ బస్సుల ద్వారా ప్రధానమంత్రి సమావేశం నకు వచ్చేలా అధికారులు, నాయకుల సమన్వయం చేసుకుని ప్రజలను ప్రధాని సభకు తరలించారన్నారు. పట్టణ టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి,కార్యాలయ ఏవో రాజేంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు తారకేశ్వరి, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు,ఏపిఎం నాగమ్మ,ఉపాధి హామీ సిబ్బంది కరిముల్లా, మండల కోఆర్డినేటర్ రాజ్ కుమార్,వెలుగు,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన సందర్భంగా ఆళ్లగడ్డకు చేరుకున్న పరిశీలకులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16 వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గానికి కేటాయించిన పరిశీలకులు మంగళవారం ఆళ్లగడ్డకు వచ్చారు. ఆళ్లగడ్డ తాలూకాకు కోఆర్డినేటర్‌గా ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, రెగ్యులర్ అబ్జర్వర్ పీవీ పవన్ కుమార్ రెడ్డిలు మంగళవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసంలో టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ , యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి,ఆళ్లగడ్డ తాలూకా 6మండలాల కన్వీనర్లతో సమావేశంలో పాల్గొని చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని చర్చించారు. అనంతరం సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలు ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, బూచి రాంప్రసాద్, అబ్జర్వర్ పివి పవన్ కుమార్ రెడ్డికి శాలువా కప్పి సన్మానం చేశారు. కన్వీనర్లు శీలం హరికుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లాయర్ నరసింహారెడ్డి, రంగనాయకులు, ఏరువ ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.